# చాపక్రింది నీరు

నల్లభైఏళ్ళ అప్పలస్వామి వెయ్యిన్నర గాలివానలని చూసిన బిళ్ళబంట్రోతు. సట్టెండ నిప్పులు చెరుగుతున్న వేళ సబ్ మేజస్ట్రేటు దొరవారి దివ్యసముఖంలో చేతులుకట్టుకుని 'చిత్తం బాబూ' అని మనవిచేసుకుంటూ అతితారాస్థాయిలో 'పిల్లకాకి కేమి తెలుసు ఉండేలుదెబ్బ' అని సంభాషించుకుంటున్నాడు. మేజస్ట్రేటు కామరాజు, గదిలో విచ్చలవిడిగా తిరగవలసిన గాలినీ, గోడమీదనుంచి సణుగుతున్న గడియారాన్నికూడా గడగడలాడించే గొంతుకతో 'ఇకమీదట యిలాంటి తెలివితక్కువపనులు జరిగితే సహించేది లేదు' అని చెప్పబోతూ ఎవరో కొట్టినట్టు దిగ్గునలేచి ఆ దూకుడుతో ముందు_వెనకనున్న కుర్చీనీ, ముందున్న అప్పలస్వామినీ పడ ద్రోసి ఆ అసామీ శరీరాన్ని ఊపిరాడనీయనంత విషమంగా నలిపి, రక్కి చేతులు దులుపుకున్నాడు. అప్పలస్వామి తన మొఖంమీద చెమటనీ, జరిగిన గల్లంతునీ ఒక్కసారే తుడిచేసుకుని 'బాబూ! సంజకడ దర్శనంచేసుకుని మనవిచేసుకుంటాను' అని నిష్క్రమించేడు.

కామరాజు సబ్ మేజిస్ట్రేట్ అయినదగ్గర్నుంచీ వారి జాతకులందూ, వైవాహికములందూ వల్లమాలినంత కోపాన్ని చూపెడుతున్నాడు. అగ్నిపర్వతాలు ఎందుకు లోలోపల కుములుతాయో అప్పలస్వామికి సమగ్రంగా తెలుసు. అందు

చేతే అంతకు మూలకారణం అయేడు. కామరాజు పుణ్యానికి పోకపోబట్టి తాను పాపాన్ని ఒడికట్టుకున్నాడు.

అయిదు నిమిషాలక్రిందట కామరాజు ఆఫీసు చేసుకుంటూ ఉంటే ఒకానొక పూరించిన గాలిబుంగ, తీర్చిదిద్దిన నల్లరాతి బొమ్మ. సానపట్టిన కత్తి, అయిదు పువ్వులూ విసిరే ఆరో_తురో పువ్వూ. బెదురు చూపులతో తేలిపోయే అడుగులతో గద్గదస్వరంతో లోపల ప్రవేశించి 'బాబూ! అన్యాయం జరిగిపోతున్నాది. పొయ్యికింటికీ పొయ్యిమీదికీ లేవు. కటాక్షించాలి!' అని వాపోయింది. జోనులోతప్ప ముఖాముఖిని ఆడవాసన సహించలేని కామరాజు అసలు సమస్యని విచారించకుండా అందుబాటులోవున్న కాగితాల మీద బరువునిమిత్తం ఉపయోగపడే గాజుదిమ్మని చేతపట్టి పిడికిలితో దాన్ని పిండేందుకు అప్రయత్నంగా ప్రయత్నించి ఎదురుగుండావున్న జవరాలిని తేరిపారచూసి అనుకోకుండా చేతిలోని బరువుని సత్తువపూరా విసరికొట్టేడు. తేరిపార చూడడంలో ఏం జ్ఞాపకమొచ్చిందోగాని దెబ్బ మా కసిగా తగిలేందుకు తగినంత పిచ్చిసత్తువ చేతికి వచ్చింది.

దెబ్బతిన్న లేడి మూర్ఛపడినంత బెదిరి ప్రాణాలు పిడికిట పట్టుకుని ఒక్క త్రుటికాలంలోనే పైకిపోయే త్రోవకోసం గదంతా నృత్యంచేసింది. ఆ త్రుటిలోనే మానవశరీరం యొక్క సొగసులన్నీ గదిలో ఒలికేయి. వసంతకాలపు వృక్ష సంపద; శారదారాత్రుల వెన్నెలసిరులు, ఒంటరితనం మోస్తరుగా అమాయకంగా కొండుబాకేటంత శీతలంగా గదినింప

వర్షించేయి. ఆపదలో కామరాజు కొట్టుకొనిపోకుండా అతడి ముందున్న మేజాబల్ల ఆపకట్ట అవడం అతడి దురదృష్టం. అందుకే అయిదునిమిషాల తరవాత అప్పలస్వామికి ఆ అవస్థ పట్టింది.

మూడేళ్ళక్రిందట కామరాజు కలెక్టరాఫీసులో సాదా గుమాస్తా. లక్షణంగా పరీక్షలు పాసయి బుద్ధిగా పనిపాట్లు చేసుకుంటూ సవినయనగా బంధుమంతులలో తిరుగుతూ పని కొచ్చే దరిద్రుడై బతుకుతూ ఉండేవాడు. వేలువిడిచిన మేన మామ తాసీల్దారుగా వెలిగిపోతూవుంటే కామరాజు ఒకప్రక్క తను ఉద్యోగంచూసుకొంటూ, మేనమామ ఆఫీసుకి పడినంత గుమాస్తాపని జీతం భత్యం అడక్కుండా ఇరవైనాలుగు గంటలూ చేసిపెడుతూ వుండేవాడు. ఇంట్లో నాలుకగా మసలేవాడు. వచ్చేపోయే పెద్దమనుష్యులు కామరాజుని అంత ప్రయోజకుడిగా తయారుచేస్తున్నందుకు మేనమామని వేనోళ్ళ పొగిడేవారు.

కామరాజుబావ చెప్పిన పాఠాలవల్ల తాసీల్దారుగారి పెద్దకూతురు స్కూలుఫైనలు పాసయింది. కామరాజుబాబు రెప్పవాల్చకుండా ఉండబట్టి ఇంట్లో పోయిన వెండిసామాను మళ్ళా దొరికింది. కామరాజు తంత్రి ఉపచారాలు చేయబట్టి మంచంపట్టినవాళ్లు లేచి తిరుగుతున్నారు. కామరాజుగారు కోప్పడతారేమోనని ఇంట్లో పనిమనుష్యులు కుక్కినపేనులలా చెప్పుచేతలలో ఉన్నారు. కామరాజుగారు కోప్పడబట్టే సంగీతం మేష్టరు రాజీనామా పెట్టి సెలవు పుచ్చుకొన్నాడు.

కామరాజే లేకపోతే తాసిల్దారుగారు గుండెమీద చెయ్యి వేసుకుని నిద్రపోగలడా?

కామరాజుమీద ఆ యింటిల్లిపాదీ గంపెడాశలు పెట్టుకున్నారు. ఆ వచ్చే మాఘమాసంలో వాళ్ళ పెద్దమ్మాయి, అప్పటికి ఢిల్లీ కాపురస్తులున్నా — కేంద్ర ప్రభుత్వపు ఉన్నత స్థానాలలోని ఒకనొకదానిని అలంకరించినటువంటిన్నీ — మహారాజశ్రీ రావుబహదూరు ఎస్. యస్. శర్మగారి జ్యేష్ఠ పుత్రుడు రామారావుకి ఇచ్చి వివాహంచేయడానికి పెద్దలు నిశ్చయించేరు. కామరాజుదగ్గరవుండి పెళ్ళిపనులు చేయిస్తే కయ్యానికి దువ్వడానికి వియ్యాలవారికాళ్ళు కదలవు. అయితే ఒక్కొక్కరోజూ వెళ్ళిపోతూ శుభలేఖలు అచ్చు వేయించవలసిన రోజు ఇంకోవారంరోజు లుండనగా ఇవాళ కామరాజు మంచానపడ్డాడు.

కామరాజు అనారోగ్యకారణాలు కారణం అవడంవల్ల కాకపోయ్యినా పెళ్ళికొడుకు సీమవెళ్ళి చదువు పూర్తిచేసుకుంటానన్న కారణంవల్లా లోపాయికారీగా ఇంతకన్నామంచి సంబంధం, ఇంతకన్నా మంచి కట్నంతో ఎదురుపడడంవల్లా పెళ్ళికాస్తా ఆగిపోయింది. తాసిల్దారుగారి ఇంటిల్లిపాదీ పుట్టెడు దిగులుతో ఉంటే కామరాజు ఎలాగున్నాడో చూడడానికి ఎలా వస్తారు. కామరాజే పత్యంతిని తాసిల్దారుగారిని పరామర్శించేడు.

ఆయన ఈ పరిస్థితుల్లో ఉన్నవాళ్లు పోయేకాలపు బుద్ధులమీద అనర్గళంగా ఉపన్యాసమిచ్చి పెనవూతున్న

వారాలుచేసుకుని బ్రతికేవాడికైనా ఇస్తానుగాని ఆఫీసర్ల కొడుకులకి యివ్వనన్నారు. అలాగైతే తన కెందుకు ఆపిల్ల నివ్వకూడదని కామరాజు ప్రశ్నించేడు. తాసీల్దారుగారు ఏదో మాటవరసకి అన్నారుగాని కామరాజుకి ఊరా! పేరా! ఉప్పా! పత్రా? ఆస్తి ఏముందని చూసి ఇస్తారు. గౌరవనీయమైన స్థానాన్ని అలంకరిస్తునాడుకనుకనా? సమానవియ్యం సమానకయ్యం అన్నా రన్నారు పెద్దలు. తాసీల్దారుగారి తండ్రి నీళ్ళ బిందెలుమోసి కొడుకుని ఇంతవాడిని చేశారు. నిజమేగానీ, నేటికికూడా కామరాజు నాన్న పౌరోహిత్యం చేస్తున్నారు.

కామరాజు మరి తాసీల్దారుగారిగుమ్మ మెక్కలేదు. పెద్దమ్మాయి ఇంటపులో చేరింది. వెండిసామానుల లెక్క సవ్యంగానే ఉంది. ఎవరూ గుంటలం చేసుకుని మంచాన పడలేదు. పనిమనుష్యులు సజావుగానే పనిచేస్తున్నారు. కొత్త సంగీతం మేష్టరు కొత్త సంగీతం చెబుతున్నాడు. అమ్మాయి తన మొగుణ్ని తనే వెతుక్కుంటుందని నిశ్చింతగా రాత్రుళ్లు గుర్రుపెట్టి మరీ నిద్రపోతున్నారు. కామరాజు లేనికొరత రోజున్నరలో మాసిపోయింది.

మూడేళ్ళ కామరాజు పాములని దాటుకొంటూ గబగబా నిచ్చెనలు ఎక్కేసి అష్టాలూ చెమ్మలూ తక్కువకాకుండా పండిపోయి సబ్ మేజస్ట్రేట్ అయేడు. రెండుచేతులా అధికారం, ఊరినిండా పలుకుబడి సంపాదించి మధ్యాహ్న సూర్యుడిలా వెలిగిపోతున్నాడు. లోగడ తాసీల్దారుగారి ఇంట్లో తన్ను చూసి తలూపిన పెద్దలు ఈనాడు తనదగ్గర

కొచ్చి ఆనాడే తన స్థితిలోకి వస్తాడని తాను అభిప్రాయపడి నట్లు తెలియజేశారు. ఒకానొక ఎండ చల్లబడ్డ సాయంత్రం మంచి పోజిషన్‌లోకి వచ్చినందుకుగాను మేనల్లుడిని అభినం దించడానికి వచ్చిన తాసిల్ దారుగారు కనకాభరణాలతో కూడు కున్న తమ శ్రేష్ఠకన్యను చెప్పబోయి కామరాజుతో కని తొక్కేరు. ఆనాటినుండీ వారిజాతులందూ, వైవాహికము బందూ కామరాజుకి వళ్లుమంట.

ఇంట్లో ఎదురుగుండా ఆడపురుగు కనిపించకూడదు. తల్లితప్ప మరెవరూ వడ్డించకూడదు. మా అమ్మాయిని చేసు కుంటారా అని అడగ కూడదు. రాజముద్ర జారీచేసిన అర్డర్లు జారీచేశారు; నలభై ఏళ్ళ బిళ్ళబంట్రోతు అప్పల స్వామి తప్పించి పిపీలికాది బ్రహ్మ పర్యంతం ఆ ఆజ్ఞలని శిర సావహించారు.

ఒకనాడు బజారునుంచి తెచ్చిన కూరలని ఇంట్లో అప్ప చెప్పుతున్న అప్పలస్వామినిచూసి కామరాజుతండ్రి నిట్టూర్చి 'ఒరేయ్! మావాడ్లో ఇంటివా డవట్రా' అని కుమిలి పోయ్యాడు. అప్పలస్వామి ఆలోచించి ఆలోచించి 'అంతా ఆ భగవంతుడి దయ' అన్నాడు. అతగాడి ఆలోచన అయిదు నిముషాలక్రిందటి సంఘటనకి, కారణం.

సంజెకడ అప్పలస్వామి దొరగారి దర్శనం చేసుకో లేదు. ఒక చిమ్మచీకటికమ్మిన పాకలో సానబట్టిన కత్తిని ఓదారుస్తున్నాడు. ఆకారంలేని చెయ్యి అతడి మొగంమీది రక్కుళ్ళని తడిమింది.

22)